01ATP16F_01ATP16F.qxd 16-01-2026 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 17 జనవరి 2026 పేజీలు : 04

దండుపాళ్యం బ్యాచ్ దళ నాయకుడిగా దగ్గుపాటి

- పాలేగాళ్లకు భయపడవద్దు వైసిపి అండగా నిలుస్తుంది
- వైపిసి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఘాటు విమర్శలు

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనంతపురంలో దండుపాళ్యం బ్యాచ్‌ను ఏర్పాటు చేసి దందాలు, భూ కబ్జాలు, అక్రమ వసూళ్లకు పాల్పడుతూ దళ నాయకుడిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మారారని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నగరంలో 19 నెలలుగా దాడులు, దౌర్జన్యాలు, కబ్జాలు అధికమయ్యాయని, ఆయన మండి పడ్డారు. అనంతపురంలో ప్రశాంతత ఉంటుందని భూ కబ్జాలకు ఆస్కారం ఉండదన్న భావనతో ఎన్నో ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి నివాసం ఉంటున్నారన్నారు. గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పని చేశారని, ఎన్నో ప్రభుత్వాలు మారాయని, గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆలీబాబా అర డజన్ దొంగల మాదిరి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఖాళీ స్థలం కనిపిస్తే గద్దల్లా వాలిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. సామాన్య ప్రజల ఆస్తులతోపాటు టిడిపి నేతల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోతోందని ఆయన విమర్శించారు. ఇటీవల టీడీపీకి చెందిన ఒక రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ తన ఆస్తిని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, మరో టీడీపీ నేత మామూళ్లు ఇవ్వలేదని తన మద్యం షాపును కాల్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న టిడిపికి చెందిన వ్యక్తి మామూళ్లు ఇవ్వలేదని తమపై దాడి చేశారని, నేరుగా ఎమ్మెల్యేపైనే ఫిర్యాదు చేస్తున్నారంటే ఏ స్థాయిలో పేట్రేగి పోతున్నారో గమనించాలన్నారు. అరాచక పాలన బందిపోట్ల మాదిరి ఎమ్మెల్యే స్వయంగా తన అనుచరుల ద్వారా దోచుకుంటున్న సీఎం చంద్రబాబునాయుడు ఎందుకు పట్టించు కోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

ఎమ్మెల్యే పాలేగాళ్ల తరహా రాజ్యం నడుపుతున్నారని, పాలేగాళ్ల పాలనకు ప్రజలు ఎవరూ భయపడవద్దని వైసిపి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల వరుసగా ఎమ్మెల్యే అనుచరులపైన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి నిజాలు వెలికి తీయాలని ఆయన సూచించారు. దండుపాళ్యం బ్యాచ్‌లో కేవలం ఎమ్మెల్యే అనుచరులేకాకుండా, పోలీసులు రెవెన్యూ అధికారులు సైతం ఉన్నారని, బ్యాచ్‌లో ఉన్న 15 నుంచి 20 మంది లావాదేవీలపై పూర్తి విచారణ జరిపిస్తే అనేక మంది బాధితులు బయటికి వచ్చే అవకాశం ఉందన్నారు. శాంతిని కోరుకునే ప్రశాంతతను కోరుకునే ప్రజా సంఘాలతో కలుపుకుని ఈ దందాలపై ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

చేనేత పరిశ్రమకు చారిత్రాత్మక శుభవార్త

- దేశంలో ఒక్కటే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్.. అది ధర్మవరంకే
- ధర్మవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చుతా : సంక్రాంతి సంబరాల్లో మంత్రిసత్యకుమార్ యాదవ్

ధర్మవరంటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

దేశంలో ఒక్కటే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అది కూడా ధర్మవరానికే అని రాష్ట్రవైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు.

గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానం లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఆయన మాట్లాడారు... కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఫోన్ చేసి ధర్మవరానికి దేశంలో ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ మంజూరైందని తెలియజేశారన్నారు. ఇది చేనేత సోదరులకు గొప్పవరమన్నారు. చేనేత రంగ అభివృద్ధికి కీలక మలుపు అన్నారు. వేలాది చేనేత కుటుంబాలకు ఉపాది అవకాశాలు,స్థానిక ఉపాదికి బలం చేకూర్చేవిధంగా ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అని పేర్కొన్నారు.

అదేవిధంగా హరిత ధర్మవరం స్వచ్ఛదర్మవరం లక్ష్యంగా 10వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంబించామన్నారు. ఏక్ పెడ్ మా కే నామ్ భావనతో ప్రతి ఒక్కరు మొక్కనునాటి పరిరక్షించాలన్నారు. ధర్మవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

అడవికి నిప్పు పెట్టిన దుండగులు

- ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలు - కాలి బూడదవుతున్న అడవి

బుక్కపట్నం జనవరి 16 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల పరిధి లో కొత్తకోట, చెండ్రాయిని పల్లి గ్రామ శివారులో శుక్రవారం గుర్తు తెలియని దుండగులు అడవికి నిప్పు పెట్టారు.అడవిలో అగ్గి మంటలకు 500ఎకరాల్లో కాలి బూడిదవుతున్న అటవీ సంపద,పచ్చని చెట్లు, చిన్నచిన్న జీవాలు. వన్యమృగాలు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే అ ప్రాంతానికి వచ్చి మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్న అటవీ శాఖ అధికారులు సుమారు 50 వేల ఎకరాల లో మంటలు వ్యాప్తి చెందకుండా ఆర్పుతున్న అధికారులు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి రేంజికి మొబైల్ టీం లు ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేయాలి నిబద్ధతగల ప్రైవేట్ ఆర్గనైజేషన్స్ ని అందులో ఇన్వాల్వ్ చేయాలి, పర్యావరణ ప్రేమికులు అంటున్నారు ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు. వీటిని ఇలాగే వదిలేస్తే ప్రతి సంవత్సరం లక్షల ఎకరాలలో అడవులు కాలిపోతాయి తద్వారా సహజసిద్ధంగా పెరిగే కోట్ల కొలది మొక్కలు అంతరించి పోతాయి అడవులు నాశనమైతే కరువు ఏర్పడుతుంది కరువు నివారణ కొరకు ప్రభుత్వం వారు వందల కోట్ల కొలది ప్రజాధనాన్ని వినియోగించాల్సి వస్తుంది కనుక ముందుగా స్పందించి అటవీ సంరక్షణకు ప్రత్యేక నిధులు ప్రత్యేక అధికారులు మొబైల్ టీములు ఏర్పాటు చేసి అటవీ సంరక్షణకు ముందుగానే ఫైర్ లైన్లు ఏర్పాటు చేసుకొని రెవిన్యూ ప్రైవేటు పొలాలలో నుండి అడవిలోకి నిప్పు వెళ్ళకుండా ముందు జాగ్రత్తగా చెత్త కాల్చివేసి గొర్రెల కాపర్లను ఆకతాయిలను అదుపు చేస్తే కోట్ల కొలది మొక్కలు అడవులలో జీవం పోసుకుంటాయని వాపోయారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంలో ముందుందని ప్రజలు అనుకుంటున్నారు కానీ ఇలా అడవులను ఉపేక్షిస్తే ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సంబంధిత న్యాయస్థానానికి వెళ్తామని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు తెలియజేశారు.

అడవిలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలు

జెసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నా

జెసీ ప్రభాకర్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి...

- వేడెక్కిన తాడిపత్రి రాజకీయం
- తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ 30 ఏళ్ల పాలనకు... నా ఐదేళ్ల పాలనపై చర్చకు రెడీ
- జేసీ డేట్ ఫిక్స్ చేయండి... కలెక్టర్, ఎస్పీలకు సమాచారం ఇవ్వండి
- తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సవాల్
- ప్రభాకర్ రెడ్డి సవాలుకు ప్రతి సవాల్

కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం, జనవరి 16 , (ప్రభాతవార్త బ్యూరో)

రాయలసీమ జిల్లాల్లో ఎక్కడైనా చర్చకు సిద్ధం.. మీరు అనుమతులు ఇప్పించండి... నా కుటుంబం మాత్రమే వచ్చి నిజాలు చెబుతాం . జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు సమాచారము ఇచ్చి ఇద్దరి మధ్య చర్చకు డేట్లు ఫిక్స్ చేయాలని వైసిపి నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేకంగా జేసీ ప్రభాకర్ రెడ్డికి సవాల్ విసిరారు. చర్చ కొస్తే రాయలసీమ పౌరుషం ఏంటో చూపిస్తానంటూ టీడీపీ నేత,తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఇటీవల తీవ్రస్థాయిలో ఆరోపణ చేస్తూ కేతిరెడ్డి పెద్దారెడ్డి పై సవాల్ విసిరారు. ఆ సవాల్ పై కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం అనంతపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించారు. పెద్దారెడ్డి ఏమని మాట్లాడాలంటే... పోలీసుల ను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం మగతనమా అని ప్రశ్నించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలపై జేసీ విమర్శలు చేయడం హాస్యాస్పదం అని కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. రాయలసీమ పౌరుషాన్ని ప్రశ్నించిన జేసీ ప్రభాకర్ రెడ్డికి ఇదే నా సవాల్. కర్నూలు కొండారెడ్డి బురుజు అయినా.. అనంతపురం సప్తగిరి సర్కిల్ అయినా.. క్లాక్‌టవర్ అయినా.. కడప కొటిరెడ్డి సర్కిల్ అయినా తాడిపత్రి అభివృద్ధి పై చర్చకు సిద్ధమని ఆయన వ్యాఖ్యానించారు.“నీ ప్రతాపమో.. నా ప్రతాపమో చూసుకుందాం” అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డికి నేరుగా సవాల్ విసిరారు. తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ ప్రభాకర్ రెడ్డి 30 ఏళ్ల పాలనకు, తన ఐదేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని పెద్దారెడ్డి స్పష్టం చేశారు. ఈ చర్చకు డేట్ ఫిక్స్ చేయాలని, కలెక్టర్, ఎస్పీలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాయలసీమ జిల్లాల్లో ఎక్కడైనా చర్చకు సిద్ధమని, అవసరమైన అనుమతులు జేసీనే ఇప్పించాలన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం మగతనమా? అంటూ జేసీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై తాను చేసిన వ్యాఖ్యలను విమర్శించడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. గతంలో తాడిపత్రి నియోజకవర్గంలో టీడీపీ నేతల అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు రెండు సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు విచారణ జరగలేదని ఆరోపించారు. విచారణ జరగకుండా జేసీ ప్రభాకర్ రెడ్డే అడ్డుపడుతున్నారని చెప్పారు. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నన్ను తాడపత్రిలో తిరగకుండా అడ్డుకుంటున్నారు..... మాజీ ఎమ్మెల్యేనైన తనను కూడా తాడిపత్రిలో తిరగకుండా అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ పౌరుషం ఏంటో చూపించాలంటే.. అటు జేసీ కుటుంబ సభ్యులు రావాలని ఇటు తమ కుటుంబ సభ్యులు మాత్రమే వస్తారని అప్పుడు తేల్చుకుందామని సవాల్ చేశారు. నేను జేసీ ప్రభాకర్ రెడ్డికి భయపడడం లేదు. జేసీ నా వెంట్రుకతో సమానం” అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా సవాళ్లు ప్రతి సవాళ్లతో తాళపతి రాజకీయం రసవతంగా మారుతోంది.. దీనిపై జెసి ప్రభాకర్ రెడ్డి స్పందిస్తారు అన్నది వేచి చూడాల్సిందే.

వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం..!

తొగటవీర క్షత్రీయుల పంచమ జ్యోతులు దృశ్యం

- తొగటవీర క్షత్రీయులు, దేవాంగుల ఆధ్వర్యంలో వేరువేరుగా సాగిన ఉత్సవం
- సంక్రాంతి పండుగరోజు మొదలు కనుమ ఉదయం వరకు ఉత్సవం సందడి
- గంగాజలం ఊరేగింపు సందర్భంగా ఆకట్టుకున్న వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు
- హాజరైన తొగటవీర క్షత్రీయుల కుల గురువు దివ్య జ్ఞానానందగిరి స్వామిజీ
- భక్తిశ్రద్ధల నుడమ కొనసాగిన గురుగుంట్ల బాలచౌడేశ్వరి అమ్మవారి ఊరేగింపు
- జ్యోతుల ఉత్సవానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు

ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త

చేనేత వర్గీయుల ఆరాధ్య దైవం, శక్తి స్వరూపిణి చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం గురు, శుక్రవారాల్లో భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. తొగటవీర క్షత్రీయులు, దేవాంగులు వేరువేరుగా మకర స ంక్రాంతి పండుగ గురువారం ఉదయం జ్యోతుల మహోత్సవాన్ని ప్రారంభించి కనుమ పండుగ శుక్రవారం రోజు ఉదయం వరకు నిర్వహించారు. కన్నుల పండువగా జరిగిన ఉత్సవంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు వేల స ంఖ్యలో హాజరయ్యారు. జ్యోతుల ఉత్సవంలో తొగటవీర క్షత్రీయుల కుల గురువు దివ్య జ్ఞానానందగిరి స్వామిజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంక్రాంతి పండుగ రోజు ఉదయం ఉదయం గంగాజలం ఊరేగింపు సందర్భంగా కొనసాగిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఏకధాటిగా నాలుగైదు గంటలపాటు కొనసాగాయి. పట్టణ ప్రధాన వీధుల గుండా గంగనీటిని ఊరేగింపుగా ఆలయాలకు చేర్చే క్రమంలో నిర్వహించిన

మిగతా 3లో...

బంగారువర్ణ రథంలో చౌడేశ్వరి అమ్మవారి ఊరేగింపు

ఊరేగింపు సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు

వైభవంగా ఖాద్రీషుని పార్వేట ఉత్సవం

- కన్నుల పండువగా ఖాద్రీషుని పార్వేట ఉత్సవం
- కుందేలును పట్టుకోవడానికి ఎగబడిన భక్తులు
- హర్షవాహనంపై శ్రీవారి దర్శనం

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త

ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవం భక్తుల కోలాహలం మద్య శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఏటా మకర సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగనాడు పార్వేట ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఖాద్రీషుడు ఆయుధం ధరించి వన విహారార్థం వెళ్లేవారని దుష్ట మృగాలను వేటాడి విజయగర్వంతో తిరిగి వస్తారని అందుకే పర్వేట ఉత్సవం నిర్వహిస్తారని భక్తుల నమ్మకం.

ఆలయంలో ప్రత్యేక పూజలు :

నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం స్వామివారికి నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారు స్తోత్రాద్రి (కదిరి కొండ వద్ద)కు చేరుకున్నారు. అక్కడ పూజలు నిర్వహించిన తర్వాత ఆలయ అర్చకులు పార్వేట విశిష్టతను నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి కొండ వద్దకు చేరుకుని స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకి మోశారు.

పాల పొంగు ఉత్సవం :

కదిరి కొండ వద్ద పూజల అనంతరం శ్రీవారు కుమ్మరవాండ్లపల్లి వద్ద ఉన్న పాలు అరిగింపు మండం వద్దకు చేరుకున్నారు. అప్పటికే పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఆచారం ప్రకారం యాదవులు, స్వామివారికి పాల పొంగులు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ఇచ్చారు.

కోలాహలంగా పార్వేట :

పాల పొంగు ఉత్సవం ముగిసిన తర్వాత స్వామివారు సాయం సంధ్యవేళలో రైల్వే స్టేషన్ సమీపంలో పార్వేట మండపం వద్దకు చేరుకున్నారు. ఎప్పటిలాగానే ఆచారం ప్రకారం కుందేలును భక్తుల మ ద్యకు వదిలారు. ఇలా ఒకటి తర్వాత మరొకటి చొప్పున భక్తుల మ ద్యకు కుందేలును వదలడంతో ఆ సమయంలో భక్తులు కుందేలును పట్టుకోవడానికి ఎగబడ్డారు. పార్వేట ఉత్సవంలో ఒకప్పుడు కుందేలు స్తానంలో పులిని వదిలేవారని భక్తులు తెలిపారు. భక్తులకు హాని కలిగిస్తున్న ఆలోచనతో కొన్ని సంవత్సరాలుగా కుందేలును వదులుతున్నట్లు భక్తులు పేర్కొంటున్నారు. పార్వేట పూర్తికాగానే స్వామివారు సెమి మండపం వద్దకు చేరుకుని అక్కడ పూజలు నిర్వహించారు.

హర్షవాహనంపై శ్రీవారు :

సెమి మండపం వద్ద పూజల అనంతరం శ్రీవారు విశేష అలంకరణతో హర్ష వాహనంపై పుర వీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం తిరిగి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద చోర సంవాదం నిర్వహించిన మీదట స్వామివారు తిరిగి ఆలయంలోకి ప్రవేశించడంతో పార్వేట ఉత్సవం ముగిసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులే కాకుండా కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పార్వేట ఉత్సవంలో నరసింహుని దర్శించుకున్నారు. ఆలయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో సిఐ నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కూటమి నాయకులు మూడు రోజుల సంక్రాంతి సంబరాలతో పండుగ వాతావరణంలో ధర్మవరం

మన సంస్కృతి మన వారసత్వం.. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే మంత్రి సత్య కుమార్ యాదవ్

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన భరతనాట్య విన్యాసాలను వీక్షిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ దంపతులు

ధర్మవరంటౌన్, జనవరి 15 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ధర్మ వరం పట్టణంలోని ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్రాంతి సం బరాలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో సంప్రదాయ నాట్య ప్రదర్శ నలు, డాన్స్ పెర్ఫార్మెన్సులు, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అవతార ప్రదర్శ నలు, సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్య క్రమానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై, కళా కారుల ప్రదర్శనలను ఆసక్తిగా, వీక్షించారు. బాబు బాలాజీ వారి ఆధ్వ ర్యం లో మహాగణపతి, అంబాపరాకు, మహిషాసుర మర్ధిని, కిషోర్ ఆధ్వ ర్యంలో సినిమా పాటలకు డ్యాన్సులు, సంక్రాంతి పాటలు, రఘుకుల తిలక రారా, విఘ్నేశ్వరుడి పాటలు,లోకేష్ ఆధ్వర్యంలో సినిమా పాటలకు నృత్యా లు,పల్లెం వేణుగోపాల్ ఆధ్వ ర్యంలో నర్తనశాల పద్యాల ప్రదర్శన, వంటి పలు సంప్రదాయ ప్రదర్శనలు ప్రేక్షకు లను మంత్రముగ్ధులను చేశా యి.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ....నమస్తే ధర్మ వరం.. మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ సంక్రాంతి సంబరాలు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా, మరింత వినూత్నం గా, కొత్తగా, మొత్తం ధర్మవరం పట్టణం, చుట్టుపక్కల గ్రామాలన్నీ కలిసి ఒక కుటుంబంలా సంక్రాంతిని జరుపుకున్నాం.సంక్రాంతి అనేది ఆంగ్ల నూతన సంవత్సరంలో వచ్చే తొలి పండుగ. ఈ పండుగ గొప్పతనాన్ని నేటి తరానికి మాత్రమే కాకుండా, భావితరాలకు కూడా మరింత కొత్తగా పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ సంబరాలను మూడు రోజుల పాటు నిర్వహిం చాం.మన పెద్దలు, మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదా యాలు, వారసత్వ సంపదను పరిరక్షించుకోవడమే కాకుండా, భవి ష్యత్ తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు నిర్వ హిస్తు న్నాం. గోమాతకు గోపూజ చేసి కార్యక్రమాలను ప్రారంభించి భోగి మంటలతో పాత కష్టాలను విడిచి, ఉత్తరాయనంలోకి అడుగుపెట్టి కొత్త ఆశల తో ముందుకు సాగనున్నాం. ఈ మూడు రోజులుగా సంప్రదాయ ఆటలు, పాటలు, నృత్యా లు, వేషధారణలు అద్భుతంగా ప్రదర్శించబడ్డాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు చూపించిన ప్రతిభను చూస్తే, స్థానిక కళాకారుల్లో ఇంతటి ప్రతిభ ఉందని ఈ స్థాయిలో నేను ఊహించలేదు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి చిన్నారికి, ప్రతి కళాకారునికి, నిర్వాహకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గ్రామీణ క్రీడలైన గోలీలాట, బొంగరాలు, కబడ్డీ, క్రికెట్‌తో పాటు కరాటే, కర్రసాము వంటి విన్యాసాలు 5 సంవత్స రాల పిల్ల ల నుంచి 60 సంవత్సరాల వయస్సు వారివరకు అద్భుతంగా ప్రదర్శిం చారు. రాబోయే సంవత్సరం మరింత పెద్ద స్థాయిలో ఈ సంబ రాలు నిర్వ హిస్తాం.ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించిన వాలంటీర్లు, మీడియా మిత్రులు, పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. పండగ రోజుల్లోనూ శ్రమించి గ్రౌండ్ శుభ్రంగా ఉంచిన మున్సిపల్ సిబ్బంది అభినందనీయం.ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ నా హృదయపూర్వక మకర సంక్రాంతి శుభాకాంక్షలు.

అంతరించిపోతున్న కళను రక్షించుకుందాం

-గోరంట్లలోని ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్లో...రెండు రోజుల కళోత్సవ వేడుకలు

-ముఖ్యఅతిథిగా హాజరైన ప్రఖ్యాత సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్

సమావేశంలో మాట్లాడుతున్న సినీ దర్శకులు

కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 16 ప్రభాతవార్త

అంతరించిపోతున్న జానపద కళలను పరిరక్షించి కళాకారులకు ఉపాధి లభించాలంటే గ్రామ గ్రామంలో సందర్భానుసారంగా కళోత్సవాలను నిర్వహించాలని ప్రఖ్యాత సినీ దర్శకులు రేలంగి నరసింహారావు అభిలాషించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లలో శుక్రవారం నాడు రెండు రోజుల కళోత్సవాన్ని ప్రారంభిస్తూ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి పాక్షిక ఆర్థిక సహకారంతో మరియు దాతల సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అద్భుత ప్రతిభగల కళాకారులు ఉన్నారని ఆ ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశాలు లేనందువల్ల మరుగున పడిపోతున్నాయని, ఆ కళల ప్రోత్సాహానికి కళోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని రేలంగి పేర్కొన్నారు. కలల పరిరక్షణ ప్రచారం కోసం సందర్భానుసారంగా సినిమాలలో బుర్రకథలు నాటకాలు తోలుబొమ్మలాటలు వంటివి చిత్రీకరించామని దర్శకుడు తెలిపారు. మరుగున పడుతున్న జానపద కళలను వెలుగులోకి తీసుకురావడానికి గోరంట్ల కళోత్సవం ఒక అద్భుత వేదిక అని సభాధ్యక్షుడు చరిత్రకారుడు మైనాస్వామి పేర్కొన్నారు. విశ్వంభర కల్చరల్ సొసైటీ కళల పరిరక్షణకు పాటుపడడం అభినందనీయమని ఆయన అన్నారు. జానపద కళలకు గ్రామీణ ప్రాంతాలు పట్టుగొమ్మలని, పల్లెలు కళ తప్పుతున్నాయని గ్రామీణ ప్రాంతాల వైపు ప్రభుత్వం దృష్టి సారించాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ గుండ్లూరు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. జానపద కళల పరిరక్షణ కోసం ప్రభుత్వానికి ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు అనుసంధానంగా పనిచేయాలని ఆయన కోరారు. గోరంట్ల కళోత్సవం ఏటా నిర్వహించడానికి తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ పి.సోమశేఖర్, సినీ నిర్మాత జిఎం శేఖర్ హామీ ఇచ్చారు. కళోత్సవం నిర్వాహకులను వారు అభినందించారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు నాగభూషణ ఉపాధ్యాయులు జగదీష్ సుధాకర్‌రెడ్డి తదితరులు సభలో మాట్లాడారు. కొమ్ములు, ఉరుములు, తప్పెట్లు, కీలుగుర్రాలు, కోలాటం, సంప్రదాయ భజనలు, విరాటపర్వం నాటకం కళాభిమానులను అలరించాయి. సభానంతరం కళాకారులను శాలువా జ్ఞాపికలతో సత్కరించారు.

ఆలయ పునరుద్ధరణకు విరాళం

విరాళం అందజేస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి

పెనుకొండ జనవరి 16 (ప్రభాతవార్త)

పెనుకొండ మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో వెలసిన పురాతన కాలంనాటి సీత రామస్వామి దేవాలయమున పునరుద్ధరణ కు వైఎస్ఆర్సిపి పెనుకొండ నియోజకవర్గం ఇంటలెక్చువల్ అధ్యక్షులు కొండంపల్లి గోపాల్ రెడ్డి రూ.5116/ విరాళం అందజేశారు.ఈ విరాళం శుక్రవారం సీతారామస్వామి ఆలయ నిర్వాహకులు నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి ఆంజనేయరెడ్డి,అశ్వత్థ నారాయణరెడ్డి లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వైఎస్ఆర్సిపి పెనుకొండ నియోజకవర్గ ఇంటలెక్చువల్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి 5116 రూపాయలు లను ఆలయ అభివృద్ధి కొరకు అందజేసినందుకు ధన్యవాదములు తెలిపారు. ఆ సీతారాముల కరుణాకటాక్షంలో గోపాల్ రెడ్డి కుటుంబం పై ఉండాలని సీతారాములను ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి నాయక్, వైసీపీ మండల వైస్ కన్వీనర్ చెన్నకేశవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు.

కనగానపల్లి జనవరి 16 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు రేపు 18 తేదీ ఆదివారం ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరగనున్నదని ఈ సమావేశానికి 45 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని మండల సిపిఐ నాయకులు తెలిపారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభ సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 సం" డిసెంబర్ 26న ఆవిర్భవించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్ల పూర్తి చేసుకోవడం భారతదేశానికే గర్వకారణం అని అన్నారు. బ్రిటిష్ వారి నుండి మనదేశం విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి బెల్లం మహదేవ, సిపిఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి ఎం. బాలరాజు, బాలగొండ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

గుత్తి, జనవరి 16 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో గురువారం, శుక్రవారం మకర సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా కనుమ పురస్కరించుకొని రైతులు తమ పశువులకు పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా పూజలు గావించారు. ఆహ్లాదకర వాతావరణంలో పండుగ వేడుకలు జరిగాయి.

ముగ్గులు వేసిన ← దృశ్యం

డీఏ బకాయిల చెల్లింపుల్లో తీవ్ర వ్యత్యాసాలు

- సాంకేతిక కారణాలతో వేల మంది ఉద్యోగులకు అందని బకాయిలు

శ్రీసత్యసాయి జిల్లా స్కూల్ టీచర్స్ అసోసియేషన్

పెనుకొండ జనవరి 16 (ప్రభాతవార్త)

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు

రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన కరువు భత్యం బకాయిల చెల్లింపుల్లో సాంకేతిక కారణాల వలన తీవ్ర అసమానతలు నెలకొన్నాయని, అందరికీ న్యాయం జరిగేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.మారుతి ప్రసాద్ ,పి.జయకృష్ణ వర్కింగ్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్స్ సి.నరేష్ కుమార్ మక్కిశెట్టి కుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2018 మరియు 2019 సంబంధించిన డీ ఏ బకాయిలు పూర్తిగా చెల్లించగా,అదే అర్హత ఉన్న మరికొంతమందికి ముఖ్యంగా సీ పీ ఎస్ ఉద్యోగులకు కేవలం ఒక విడత రెండు విడతలు మాత్రమే అందాయని, కొంతమందికి ఒక విడత కూడా బకాయిలు అందలేదన్నారు. ఒకే విడతలో రావాల్సిన డిఎ బకాయిలు కొంతమందికి జమ అయి,మరికొంతమందికి సాంకేతిక కారణాలతో నిలిచి పోవడం తీవ్రమైన అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, సిఎఫ్ ఎమ్ఎస్ లో డిఎ బిల్లుల రీసబ్మిషన్ ఆప్షన్‌ను అందుబాటులోకి తేవాలని, అర్హులైన ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయునికి డిఏ బకాయిలు అందేలా చూడాలని కోరారు.

విజేతగా జై భీమ్ యూత్ క్రికెట్ టీం జట్టు

విజేతలకు షీల్డ్ అందజేస్తున్న దృశ్యం

అమరాపురం జనవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెంకెర గ్రామంలో భోగి సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకుల క్రీడా నైపుణ్యాన్ని బయటకు తీయడానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు ఆర్ చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు నరసింహప్ప ప్రధాన కార్యదర్శి శివన్నతెలిపారు. ఈ టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఆర్ జయకుమార్ పాల్గొన్నారు. జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పోటీలను నిర్వహించడం మరియు సాంస్కృతిక కార్యక్రమాలను చేపడితే గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు చైతన్యం కావడానికి ఆస్కారం ఉందన్నారు. మొదటి బహుమతి పొందిన కింకిర జై భీమ్ జట్టు విజేతలకు 12 వేల రూపాయలను జయకుమార్ బ్రదర్స్ వారి చేతుల మీదుగా అందించారు. కర్ణాటక రాష్ట్రం హిరియురు జట్టు రన్నర్ జట్టుకు 6000 రూపాయలను నరసింహప్ప చేతుల మీదుగా అందించడం జరిగిందని జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు నరసింహప్ప ప్రధాన కార్యదర్శి శివన్న జై భీమ్ యూత్ అసోసియేషన్ యువకులు ప్రభాకర్ మారుతి శివరాజ్ మంజునాథ్ భరత్ బూతురాజు హనుమంతరాయ ఆటోమను యానిమేటర్ సిద్దేశ్వర, చిట్టనడుగు మహేష్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్‌ఛాంపియన్స్ అగళి జట్టు

అగళి, జనవరి 16 ప్రభాతవార్త

ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మూడు రోజులపాటు అగళి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏపిఎల్ (అగళి ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. తుది పోరులో అగళి, నర్సాంబూది జట్లు తలపడగా అగళి జట్టు విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన అగళి జట్టు 8 ఓవర్లకుగాను 98 పరుగులు సాధించగా తర్వాత బ్యాటింగ్ చేసిన నర్సాంబూది రాయల్స్ జట్టు 58 పరుగులు సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో అగళి జట్టు విజయం సాధించింది. జట్టు నాయకుడు గోవింద్ ప్రిన్స్ ట్రోఫీని అందుకున్నారు. బహుమతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయరామ్ ముకడాంపల్లికి చెందినవారు. మొదటి బహుమతి రూ.30వేల నగదును, ట్రోఫీని జయరామ్ అందజేశారు. మొదటి బహుమతి డబ్బును వారే ఇచ్చారు. ద్వితీయ బహుమతి కింద రెండో జట్టు (రన్నర్‌జట్టు) నర్సాంబూది రాయల్స్ జట్టుకు వసంత్‌కుమార్ రూ.15వేలు, ట్రోఫీని అందజేశారు. 3వ బహుమతి ప్రైజ్ మని హనుమాన్ వారియర్ జట్టుకు రూ.10వేలు నగదును, ట్రోఫీని ఆలూడి గ్రామానికి చెందిన సురేష్ అందజేశారు. ట్రోఫీ విజయవంతంగా జరిగేందుకు సహకరించిన దాతలకు, క్రికెట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆర్గనైజర్ గోవిందు, రవి, రక్షిత్, మూర్తిలు తెలిపారు.

వైభవంగా గోదాదేవి కళ్యాణోత్సవం

గోదాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మహిళలు, భక్తులు

మడకశిర టౌన్,జనవరి16 ప్రభాతవార్త

పట్టణంలో వెలిసిన శ్రీ కోట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం కనుమ పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ధనుర్మాసం చివరి రోజు కావడంతో ఈ కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.పట్టణ ప్రజలు అత్యధిక స్థాయిలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు అర్చకులు రవి స్వామి వేదమంత్రోచ్చరణనల మధ్య కళ్యాణోత్సవం కనువిందుగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్నదానం పంచిపెట్టారు. ఈ గోదాదేవి కళ్యాణోత్సవం మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

పావగడ, జనవరి 16 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని తిరుమణి గ్రామంలో గురువారం షిరిడి సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను ఊరేగించారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లాని సురేంద్ర, షిరిడి సాయిబాబా ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మంజునాథ్, కార్యదర్శి బాలు, ట్రెజరర్ రఘు, ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

← సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్న దృశ్యం

ప్రాణాల మీదకు తెచ్చిన... పేడ...!

ధర్మవరం రూరల్ జనవరి 16 ప్రభాతవార్త

ప్రాణం వదిలిన స్నేహితుని వద్ద రోదిస్తున్న దృశ్యం

సంక్రాంతి పండుగ వచ్చిందంటే ప్రతి ముంగిట ఇంటా.. రంగురంగుల ముగ్గులు వేయడానికి మన సంస్కృతి సంప్రదాయం ప్రకారం గోమాత పేడతో ఇంటి ముందు శుభ్రం చేసి.. అందమైన ముగ్గులు వేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణం దుర్గా నగర్ కు చెందిన యోగానంద, సాయి కిరణ్‌లు పేడ.. తీసుకురావడానికి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. పండగపూట విషాదం చోటు చేసుకోవడంతో కన్నవారి కంటతడి ఆపడం ఎవరితరం కాలేదు. ఉద్యోగం సాధించి మా జీవితాల్లో వెలుగులు నింపుతావని.. ఆశించిన ఆశలన్నీ నిరాశయ్యాయనీ... బోరును విలపించారు. ధర్మవరం గ్రామీణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా.... ధర్మవరం పట్టణం దుర్గా నగర్ కాలనీకి చెందిన సాయి కిరణ్, యోగానందలు కునుతూరు గ్రామానికి ద్విచక్ర వాహనంలో ఆవు పేడ తీసుకురావడానికి గురువారం స్నేహితులిద్దరు వెళ్లారు. గ్రామ సమీపాన మలుపు వద్ద అతివేగంతో వెళ్లడం వలనా ద్విచక్ర వాహనమును అదుపు చేయలేక వారు ఒక విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టారు. డ్రైవింగ్ చేస్తున్న యోగానందకు, వెనుక వైపున కూర్చున్న సాయి కిరణ్ కు బలమైన గాయాలు కావడంతో, అప్పుడే ఆ రోడ్డు మార్గం వస్తున్న కారు యజమాని గమనించి వెనువెంటనే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో సాయికిరణ్ (21) ను వైద్యులు పరీక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. స్నేహితుడు యోగానంద్ కు ప్రాథమిక చికిత్సలు అందించి ఇంటికి పంపించారని ఎస్ఐ తెలిపారు. మృతి చెందిన సాయి కిరణ్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడని తల్లి రోదన ఆపేందుకు ఎవరివల్ల కాలేదు. పండగపూట విషాదములకు పోవడంతో మృతిని కుటుంబ సభ్యులు స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తొట్టెలకు నీళ్లు నింపారు..

మూగజీవాల దప్పిక తీర్చారు...

తుమ్మల గ్రామం నందు దప్పిక తీర్చుకుంటున్న మూగజీవాలు

ధర్మవరం రూరల్ జనవరి 16 ప్రభాతవార్త

ధర్మవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మూగజీవాలకు నీటి ఎద్దడి నివారణకు తాగునీటి తొట్టెలు నిర్మించారు. ఆ తాగునీటి తొట్టెలకు నీటి కొళాయి వసతి కల్పించకుండా వృధాగా వదిలేశారు. క్షేత్రస్థాయిలో వార్త దినపత్రిక పాత్రికేయుని పరిశీలన కథనం..." ఆశయం మంచిదే... ఆచరణ ఏది" శీర్షిక కథనానికి మండల పరిషత్ అధికారి సాయి మనోహర్, ఏపీవో సుధాకర్ స్పందించారు. దీంతో ఉప్పనేసినపల్లి, తుమ్మల, మల్లేనిపల్లి, మల్కాపురం, మాలగుండ్లపల్లి గ్రామపంచాయతీలో నిర్మాణం చేసిన నీటి తొట్టెలను నీటితో నింపారు. దీంతో మూగజీవాలు దప్పికి తీర్చుకుంటున్నాయి. గొర్రెల కాపర్లు అధికారులకు, ప్రభాతవార్త పాత్రికేయుని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మరువ పారుతున్న అప్పరాచెరువు

గంగపూజ చేసిన గ్రామస్తులు

చెరువులో గంగపూజ నిర్వహిస్తున్న నేతలు

బత్తలపల్లి, జనవరి16 ప్రభాతవార్త

నీటితో నిండుకుండలా జలకళను సంతరించుకున్న అప్పరాచెరువు కృష్ణా జలాలతో నిండి మరవపారుతోంది. ధర్మవరం నియోజకవర్గంలో పెద్ద చెరువులలో రెండవదైన అప్పరాచెరువు నిండి గురువారం మరువ పారుతోంది.గత నాలుగేళ్లుగా కృష్ణా జలాలతో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన నాయకులు చెరువును నింపుతున్నారు.ఈ చెరువు వర్షపు నీటితో నిండడం అరుదు. కృష్ణాజలాలను కుంటిమద్ది,గొట్లూరు చెరువులు నిండిన తర్వాత వృధాగా పోయే వాటిని బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్,సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప గ్రామస్తులతో కలిసి అప్పరాచెరువుకు మళ్లించుకుని మూడు నెలలపాటు పర్యవేక్షించి వృధా నీటితో చెరువును నింపుకున్నారు.965 ఎకరాల 72 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న చెరువు నిండడం వల్ల బత్తలపల్లి మండలంలోని పది గ్రామాలు,తాడిమర్రి మండలంలోని ఐదు గ్రామాలు,ధర్మవరం మండలంలోని నాలుగు గ్రామాలల్లో భూగర్భజలాలు పెరగడమేకాక పొడుబడిన బావులలో సైతం నీరు పైకి వస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.చెరువు కింద సుమారు 600 ఎకరాలు భూమి సాగులో ఉంటుందన్నారు. గురువారం మరువ పారుతుండడంతో గ్రామస్తులు చెరువులో ఉంటుందన్నారు. వేదపండితులు విజయ్ కుమార్ గంగ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆకులేటి భాస్కర్,ఆకులేటి వీరనారప్ప, సత్యనారాయణరెడ్డి, వెంకటరంగారెడ్డి రాజవీరారెడ్డి,ముసుగు రామచంద్ర,గ్రామపెద్దలు నీరు మరువ పారుతున్న ప్రాంతంలో నీటిలో గంగమ్మకు పసుపు, కుంకుమ వదిలి నారికేలాలను సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలో ఒకవైపు సంక్రాంతి శోభ, మరోవైపు గ్రామ చెరువు ఉండడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన మండల కన్వీనర్ శ్రీరాము

నివాళులర్పిస్తున్న కన్వీనర్ రామచంద్రప్ప

బ్రహ్మసముద్రం జనవరి 16 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండలపరిధిలోని రాయల దొడ్డి గ్రామానికి చెందిన పోట్ల రామచంద్రప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు.వెంటనే రాయల దొడ్డి గ్రామానికి చేరుకున్నారు. మృతునీపార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కి మనోధైర్యాన్నితెల్పి పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రీరాములు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీలర్ రమేష్ రాజా రమేష్ , ధనుంజయ నాగభూషణ రాయల్ రాము ఎనకల్లు లాల స్వామి శివప్ప గ్రామానికి చెందిన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మృతులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

పోటీలలో పాల్గొన్న మహిళలు, గెలిచినవారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, జనవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఓబులంపల్లి గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఓబులంపల్లి గ్రామంలోని అక్కమ్మ గుడి ముందు ముగ్గుల పోటీలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ గ్రామానికి చెందిన సుమారు 60 మంది మహిళలు పోటీల్లో పాల్గొని, తమ రంగురంగుల ముగ్గులతో పండుగ శోభను రెట్టింపు చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలుకి ప్రథమ బహుమతి గౌతమి, ద్వితీయ బహుమతి ఛాయాదేవి, తృతీయ బహుమతి పుష్పని ఎంపిక చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఓబులంపల్లి సర్పంచ్ డి.చెన్నారెడ్డి, మండల జడ్పిటిసి ఎం.గోవింద్ రెడ్డి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు కూడా అందించారు. ఈ కార్యక్రమం ఆర్.రామ్మోహన్ రెడ్డి, పర్యవేక్షణలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, జనవరి 16 ప్రభాతవార్త

తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఎన్ నాయుడు

అనంతపురంకదిరి జాతీయ రహదారిపై మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బైపాస్లో వైజంక్షన్ వద్ద. బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన "సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం మండలం గొట్లూరుకు చెందిన ఎన్.నాయుడు గొట్లూరు నుంచి అనంతపురం వెలుతుండగా వైజంక్షన్ సమీపంలోని వేగనిరోధకాలను గమనించకుండా వేగంగా వచ్చి అదుపుతప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను బత్తలపల్లి పోలీసులు ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆర్డీటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రాణాపాయం ఏమీలేదని వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హంద్రీనీవా కాలువలోపడి వ్యక్తి మృతి

రామగిరి, జనవరి 16 ప్రభాతవార్త

నీటిలో తేలియాడుతున్న మృతదేహం

ఈ నెల 13న కనగానపల్లి మండలం బద్దలాపురం సమీపంలో హంద్రీనీవా కాలువలో కొట్టుకుపోయిన సాహిల్ శవమై తేలాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం పట్టణం ఎర్రనేల కొట్టాలకు చెందిన సాహిల్(16) తన స్నేహితులతో కలిసి ముత్యాలంపల్లి గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తూ మధ్యాహ్నం 2 గంటల సమయంలో బద్దలాపురం సమీపంలోని హంద్రీనీవా కాలువలోకి దిగాడు. ప్రమాదంలో ఆ బాలుడు కాలువలో కొట్టుకునిపోగా గురువారం రామగిరి మండలంలోని చెర్లోపల్లి వద్ద శమై కనిపించాడు. అక్కడ కూడా వినాయక విగ్రహాలు వేసిన కట్టెలు ఉండడం, నీటి ప్రవాహాన్ని తగ్గించడంతో శవం బయటపడింది. వెంటనే పోలీసులు శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎంఎస్ఎస్ సేవా సంస్థ సభ్యురాలు చంద్రకళ మృతి బాధాకరం

ఎంపీటీసీ, సేవా సంస్థ అధ్యక్షులు.

ఆర్థిక సహాయము అందించిన ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లో నివసించే ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ సభ్యురాలు చంద్రకళ ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమని ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ సాధిక్ వలి పేర్కొన్నారు. చంద్రకళ మృతి చెందిన విషయం తెలియగానే ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్ బీ మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల చేసి నివాళులర్పించి తక్షణ ఆర్థిక సహాయం అంత్యక్రియలకు మృతురాలి కుటుంబ సభ్యులకు ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు, ఎంపీటీసీ మహబూబ్ బీ రూ. 5వేలు నగదు ను అందజేశారు. ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మరియు వైఎస్సార్ సీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం.

చియ్యేడు బండి గోపాల్.

చియ్యడులో ఘనంగా సంక్రాంతి సంబరాలు ముగింపు.

అనంతపురం రూరల్, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా పాత కల్లూరులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు..ప్రథమ బహుమతి పాత కల్లూరు టీమ్‌కు

గార్లదిన్నె,
జనవరి 16,ప్రభాతవార్త:

కల్లూరు కబడ్డీ జట్టుకు ప్రైజ్ మనీ అంద జేస్తున్న రైస్ మిల్ వెంకటరాముడు

గార్లదిన్నె మండలం పాత కల్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ పెద్దల ఆధ్వ ర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. 8వ వార్షికో త్స వం సందర్భంగా జరిగిన ఈ పోటీలు క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టు కున్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోటీలో పాత కల్లూరు కబడ్డీ టీమ్ విజయం సాధించి ప్రథమ బహుమతిగా రూ.8,116 నగదును గెలుచుకుంది. ఈ బహుమతిని ఎంప లాకుల వెంకటరాముడు రైస్ మిల్ వారు అందజేశారు. అలాగే ద్వితీయ బహుమతిగా రూ.5,116 నగదును కత్రి మల కబడ్డీ టీమ్ గెలుచుకోగా, ఈ బహుమతిని తలారి నాగరాజు అందజేశారు. విజేత జట్లకు గ్రామ పెద్దలు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకా రులను ఉత్సాహపరిచారు. గ్రామీణ క్రీడలకు ఇటువంటి పోటీలు మరింత ప్రోత్సాహం ఇస్తాయని నిర్వాహకులు తెలిపారు.

పశుభీమా సౌకర్యం సద్వినియోగం చేసుకోండి

బుక్కరాయసముద్రం జనవరి 16 ప్రభాతవార్త

డాక్టర్ రత్నకుమార్ ఫైల్ ఫోటో

రైతులు తమ పశువులను పశుభీమా సౌకర్యం స్వల్ప ప్రీమియం చెల్లించి ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఏవి రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల బుక్కరాయసముద్రం వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ ఆయన తెలియజేస్తు పశువులకు బీమా చేయించుకున్నట్లుం ఐతే వారి పశువులు ప్రమాదశాత్తువతో కానీ,లేదా జబ్బుచేసి మరణించినట్టు ఐతే వారికి పూర్తి నష్టపరిహారం వచ్చును రూ,15000 విలువ చేయు పశువుకు ప్రీమియం మొత్తం రూ960 కాగా అందులో రైతు కేవలం రూ,149 రూ పాయలు చెల్లించాలి, రూ,30,000 విలువ చేయు పశువులకు ప్రీమి యం 1920 కాగా రైతు కేవలం రూ,298 చెల్లించవలసి ఉంటుంది.ఇంకా ఈ పథకంలో లక్ష రూపాయల పశువులకు కూడా ఇన్సూరెన్స్‌చేసే అవకాశం ఉంది.ఈ అవకా శాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పూర్తి ఇవరాలకొరకు రైతుసేవాకేంద్రంలో గాని పశువైద్యశాలలో సిబ్బందిని సంప్రదించాలన్నారు.

" కాసేపు నవ్వుకుందాం." పుస్తక ఆవిష్కరణ సభ

ఆదివారం18-1-2026న, రక్తదాన ఉద్యమ నిర్మాత, ప్రతిభా రాజీవ్ పురస్కార్ గ్రహీత, మానవత కన్వీనర్ తరిమెల అమర నాథరెడ్డి రచించిన 14 వ పుస్తకం "" కాసేపు నవ్వుకుందాం "" పుస్తక ఆవిష్కరణ సభ ఉదయం 11 గంటల సమయాన S.S.B.N కళాశాల ఆడిటోరియం వేదికగా, పద్మభూషణ్ డ్రీ, వరప్రసాద్ రెడ్డి శాంతా బయో టెక్ అధినేత ముఖ్య అతిథిగా, Dr వైవి మల్లారెడ్డి ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ ధ్యక్షతన, పుస్తక ఆవిష్కర్తగా Dr వై వెంకట్రామిరెడ్డి మాజీ యూపీఎస్సీ సభ్యులు అతిథులుగా ఆవిష్కరణ సభ జరగనున్నదని సభకు పుర ప్రముఖులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, మానవత సంస్థ మిత్రులు పాల్గొన్నారని మానవతకో కన్వీనర్ సలీం మాలిక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేడు హజరత్ సయ్యద్ సాలార్‌మసూద్ గాజీ ఉరుసు ఉత్సవం



దర్గా ముఖ ద్వారం

హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజీ స్వామి

శింగనమల, నవరి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజీ స్వామి గందం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గందం ఉత్సవాన్ని పురస్కరించుకుని పుర వీధులలో స్వామిని ఊరేగిస్తూ టపాసులు కాలుస్తూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఇందులోభాగంగా ఉరుసు ఉత్సవంలో నేడు (శనివారం) నిర్వహిస్తున్నట్లు దర్గా ముతవల్లి తెలిపారు. రాత్రి 10 గంటలకు గొప్ప కవాలి పోటీ జరుగను. 18వ తేది ఆదివారం జియారత్ కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాత్రి 10 గంటలకు ర్యాంబో వారి ఆధ్వర్యంలో రాజు ఈవెంట్స్ ఎమ్మిగనూరు వారిచే తెలుగు, హిందీ వారి పాటల కచేరీ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరు కానున్నారు.

భారత కమ్యునిస్టు పార్టీ శత వసంతాల వేడుకలను విజయవంతం చేద్దాం

జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల,
జనవరి 16 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ఈ నెల 18వ తేదిన తెలంగాణ రాష్ట్రం కమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహి స్తున్న భారత కమ్యునిస్టు పార్టీ శత వసంతాల వేడుకలను విజయవంతం చేద్దామని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. సిపిఐ శత జయంతి వేడుకలకు మండల పరిధిలోని అన్ని ప్రజా సం ఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావా లని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన పార్టీ సిపిఐ, భూస్వామి విధానాన్ని రద్దు చేయాలని రైతుల పక్షాన నిలిచిన పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ శత జయంతి ఉత్వ సాలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పత్రికా సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్య దర్శి చేనేత మధు, సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, భయన్న, మునిస్వామి, శ్రీనివాసులు, రమణయ్య, బాల్‌నారాయణ, దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

తాడిపత్రిఅర్బన్,
జనవరి 16 ప్రభాతవార్త

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న సిఐ

రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి కడప రోడ్డులోని ఐశ్వర్య విల్లాస్ వద్ద రహదారి భద్రతపై వాహ నదారులకు అవగాహన కల్పిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో వెళ్లేటప్పుడు ముందు వెళుతున్న వాహనాన్ని గమనిస్తూ ఓవర్ టేక్ చేయాలన్నారు. మోటార్‌సైకిల్‌పై వెళ్లేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్లలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. పెట్రోల్ బంకు ముందర వాహనాలు ఆపరాదని పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. వాహనానికి వాహనానికి మధ్య 50 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలన్నారు. మలుపుల వద్ద వాహనాన్ని నిదానంగా నడపాలన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణీకులను, లగేజీని తరలించరాదన్నారు. రాంగ్ డ్రైవింగ్ చేయవద్దని పలు సూచనలు చేశారు. రహదారిపై ప్రయాణిం చేటప్పుడు నిరంతరం అప్రమత్తంగా ఉంటే ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఆయన తెలియజేశారు.

హజరత్ సయ్యద్ మసూద్ గాజీ ఉరుసు ఉత్సవాలను పరిశీలించిన దండు శ్రీనివాసులు

శింగనమల, జనవరి 16 ప్రభాతవార్త

ఉరుసు ఉత్సవాలకు విరాళం అందిస్తున్న దండు శ్రీనివాసులు

మండల కేంద్రంలో నేడు జరగనున్న హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజీ ఉరుసు ఉత్సవ ఏర్పాట్లను శుక్రవారం శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మం డల కేంద్రంలో మూడు రోజుల పాటు జరగనున్న ఉరుసు కార్యక్రమాలు మత సామరస్యానికి, సోదర భావానికి ప్రతీకగా నిర్వహిం చబడుతున్నాయని, ఈ పవిత్ర ఉత్సవాలకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రానున్న సందర్భంగా ఉరుసు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరుసు వేడుకల నిర్వాహణకు తన వంతు బాధ్య తగా కమిటీ వారికి రూ.15వేలు ఆర్థిక సాయంగా విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, దళిత సంఘ నాయకులు చిన్న ఆంజినేయులు, బండ మీదపల్లి చెంద్రాయుడు, శ్రీనివాసులునాయక్, బెస్త నారాయణస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కన్యకాపరమేశ్వరి గ్రామోత్సవం

- ప్రత్యేక పుష్పమాలల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రత్యేక అలంకరణలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

విచిత్ర వేశాదారణలతో బాలలు

పామిడి, జనవరి 16 ప్రభాతవార్త

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవాన్ని వాసవి దీక్ష సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతపురం భజనమండలి వారిచే భజనలు చిత్రవేశాదారణతో బాలలు, మహిళలు కళశాలను తీసుకుని మంగళ వాయిద్యాల మద్య ఉత్సవంలో కొనసాగారు. ప్రత్యేక పుష్పమాలల అలకరణలో అమ్మవారిని పురవీధుల్లో గ్రామోత్సవం జరిపారు. వాసవి మాలధారణ ధరించిన ఆర్య వైశ్య కులస్థులు, మహిళలు అమ్మవారిని కీర్తిస్తూ ఆలపించిన గేయాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. అంతకుముందు వాసవి దీక్ష సమితి సభ్యులు గణపతి, వాసవి హోమాలను చేపట్టారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమివ్వగా పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారి అనుగ్రహం పొందటం, భక్తిని చాటుకోవటం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవటం కోసం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేపడుతూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల నిరసన

పెద్దవడుగూరు,
జనవరి 16 ప్రభాతవార్త

మాట్లాడుతున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల పట్ల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూరు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రైతు సంఘం సీనియర్ నాయకులు వై.సూర్య నారాయణ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకట రాముడు యాదవ్ అధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సంధర్భంగా వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన వ్యవసాయ విత్తన మార్కెటింగ్ చట్టం, రైతు వ్యతిరేక విద్యుత్ సంస్కరణల 2025 బిల్లు మరియు వేతన చట్టం, 44 లేబర్ కోడ్‌లను రద్దుచేసి 4చట్టాలబిల్లు, వికసిత్ భారత్ రామ్ జీచట్టం విరమించుకోవాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చ్ పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా నిరసన తెలిపారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు 10 వేలపెన్షన్ అందించాలని, ప్రతి రైతుకు ఋణ మాఫీ చేయాలని అంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మములో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, రైతు సంఘం నియోజక వర్గప్రధానకార్యదర్శి ఓబిరెడ్డి, అదిరంగారెడ్డి, గంగన్న, అల్లాబ కాష్, చారు గుండ్ల వెంకటరాముడు, బద్దెలరాజు, బద్దెల రామంజి నే యు లు, పప్పు నారాయణస్వామి, బండారు రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవం

తాడిపత్రిరూరల్, జనవరి 16 ప్రభాతవార్త

శ్రీరంగనాథస్వామికి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రి మండలం ఆలూరుకోన శ్రీరంగనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కల్యాణోత్సవం గురువారం కన్నులపండువగా జరిగింది. ధనుర్మాసం పురస్కరించుకుని సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకు మార్‌శర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి స్వా మివారికి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించారు. ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 30వతేదీ నుండి జనవరి 15వతేదీ వరకు మండలంలోని బొందలదిన్నె గ్రామానికి చెందిన కోట రంగనాథరెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

చిన్నారులకు గాలిపటాలు పంపిణీ

తాడిపత్రిటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గాలిపటాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణంలో గణేష్‌నగర్‌లో చిన్నారులకు గాలిపటాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మన పండుగలను సాంప్రదాయంగా జరుపుకోవాలని విద్యార్థి దశ నుండే నేర్చుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, సుజాత, సువర్ణ, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం..!

(మొదటి పేజీ తరువాయి)

గంగాజలం ఊరేగింపు సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యాలు

శివమోగ్గ మహిళల డప్పుల నృత్యములు, కేరళ రాష్ట్రం, త్రిస్సూర్ పట్టణం వారి కాంతార నృత్య ప్రదర్శన, చిన్నహోతూరు గ్రామం పూజారి సురేష్ బృందం చెక్కభజన, బెంగళూరు లక్ష్మినరసింహ కళాబృందం వారిచే నవదుర్గలు, వీరభద్ర కునిత, కాంతార ప్రదర్శన, కీలుగుర్రాలు, తోలుబొమ్మల ప్రదర్శన, ఆనంద భజన కార్యక్రమాలు, సంధ్యాల వారిచే శివతాండవం, పోలవల్లిపల్లి గ్రామం వారిచే సేవకుమారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొగటవీర క్షత్రీయులు తమ కుల గురువు దివ్య జ్ఞానానందగిరి స్వామీజీను వెండి వర్ణ రథంలో ఊరేగించగా, దేవాంగులు చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిను బంగారు వర్ణ రథంలో ఊరేగించారు. తొగటవీర క్షత్రీయుల పంచమ జ్యోతులు చౌడేశ్వరి కాలనీలోని చౌడేశ్వరి ఆలయం నుండి ప్రారంభమై పురమానుకట్ట చౌడేశ్వరి ఆలయం వరకు, దేవాంగుల జ్యోతులు కోట వీధులోని చౌడేశ్వరి ఆలయం నుండి ప్రారంభమై 11వ వార్డులోని రామలింగచౌడేశ్వరి ఆలయం వరకు కొనసాగాయి. పట్టణ వీధుల్లో అత్యంత వైభవంగా కొనసాగిన ఉత్సవాల్లో అమ్మవారిని కీర్తిస్తూ భక్తులు చేసిన నృత్యాలు, కీర్తనలు అందరినీ భక్తిపారవశ్యంలో ముంచేశాయి. జ్యోతుల ఉత్సవం సందర్భంగా పట్టణంలోని చౌడేశ్వరి అమ్మవార్ల ఆలయాల్లో మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, పూజలు, అర్చనలు కొనసాగాయి. ఉత్సవాల్లో పాల్గొనడానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండే కాకుండా ఉభయ తెలుగురాష్ట్రాలు, కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో హాజరుకావడంతో ఉరవకొండ పట్టణం కిటకిటలాడుతూ కనిపించింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది సర్కిల్‌లోని సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

యాడికి,
జనవరి 16 ప్రభాతవార్త

బహుమతులు అందచేస్తున్న దృశ్యం

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 15 మంది మహిళలు పాల్గొనగా మొదటి ముగ్గురికి చీరలు బహుమతిగా అందచేశారు. మొదటి విజేతగా పి.మౌనిక, రెండో విజేతగా ఎన్.లక్ష్మీప్రభావతి, మూడవ విజేతగా ఎన్.పార్వతి నిలి చారు. ఇందులో మొదటి బహుమతిని ఎన్. గాంధీ. రెండవ బహుమతి టైలర్ పుల్లయ్య. మూడవ బహుమతి పి.బాలు అందచే శారు. బహుమతు లను సర్పంచు రామలక్ష్మమ్మ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, నల్లబోతుల గాంధీ, టైలర్ పుల్లయ్య, మార్కె రామాంజ నేయులు, నరసిం హారెడ్డి, కరుణాకర్, సాగర్, డి.కర్ణాకర్, కంబగిరి స్వామి, రాము, రాంపుల్ల న్న, పెద్దఎత్తున కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

వేమన జయంతి ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

నంబులపూలకుంట, జనవరి 16 ప్రభాతవార్త

ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గాండ్లపెంట మండలం కటారు పల్లి గ్రామంలో 19వ తేదీ న జరగబోయే వేమన జయంతి ఉత్సవాల సందర్భంగా నంబుల పూలకుంట మండల కేంద్రంలో మండల కన్వీ నర్ శ్రీరాములు నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దండే రవి ఆధ్వర్యంలో వేమన జయంతి ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంకమద్ది నరసిం హులు, మాజీ సర్పంచ్ పాలగిరి భాష, ఆదినారాయణ, చిన్నకోట్ల శంకర్, రవి, వంకమద్ది నాగేంద్ర, మోల, కూటమి నాయకులు ఉత్తారెడ్డి, విఆర్ఓ రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతలకు కృతజ్ఞతలు ఆలయ నిర్మాణ సంకల్పకులు - పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

పచ్చార్ల ఆంజనేయులు నాయుడు

ఓబుళదేవరచెరువు, జనవరి 16, ప్రభాతవార్త

మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మ శాస్త్ర అయ్య ప్పస్వామివారి సన్నిధానంలో నవంబర్ 16 నుండి జనవరి 16వ తేది వరకు అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమానికి సహాయ హకారాలు అందించిన అన్నదాతలకు ఆలయ నిర్మాణ సంక ల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 16తేది అన్నదానం బిక్ష ఏర్పాటు చేసి 60 రోజులు పాటు దాతల సహకారంతో కొనసాగిం చి(జనవరి 16వ తేదీ)శుక్రవారం ముగియడంతో ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామివారి నవరాత్రి ఉత్సవాలు, రథోత్సవం, అఖండ జ్యో తి కార్యక్రమాల్లో పాల్గొని సహాయ సహకారాలు సేవలు అందించిన మాల ధారణ భక్తులకు, వివిధ ప్రాంతాల ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. శుక్రవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధా నంలో 60వరోజు(చివరి రోజు) ఆలయ సేవకులు, కుటుంబ సభ్యులతో మాలధారణ భక్తులకు అన్నదాన బిక్ష ఏర్పాటు చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు.

ఘనంగా పార్వేట కార్యక్రమం.

నల్లచెరువు జనవరి 16 ప్రభాతవార్త :

పార్వేట కార్యక్రమం నిర్వహిసుస్తన్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి దేవస్థానం నందు భోగి, సంక్రాంతి, కనుమ, పురస్కరించుకొని శుక్ర వారం కనుమ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికా రి ఎన్ ప్రసాద్, ఆధ్వర్యంలో పార్వేటు కార్యక్రమాన్ని నిర్వహించారు కనుమ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి ప్రత్యేక అభిషేకాలు పాల పొంగలి వివిధ రకాలు నైవేద్యాలు స్వామివారికి సమర్పించారు వచ్చిన భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు సేవించారు అనంతరం వివిధ గ్రామాల నుండి ఎద్దుల పానకంబండ్లు తో ప్రాకారోత్సవం నిర్వహించి స్వామివారికి సమర్పించారు. స్వామివారి పూర్వీకుల అనువాయితీ ప్రకారం పులి పేరట కార్యక్రమాలను నిర్వహించారు యువకులు తండోపదండాలుగా పాల్గొని సంతోషాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మక్బూల్ బాషా బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జాతీయ మహిళా కార్యదర్శి బిరుదును అఖిల భారత మహిళా మరియు యువజన సమాఖ్య (AIWYF) ద్వారా పద్మావతి సుభాష్ ఆచార్య ప్రదానం

బళ్లారి జనవరి 16 ప్రభాతవార్త: జనవరి 15, 2026న జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో బళ్లారి జిల్లాకు చెందిన పద్మావతి సుభాష్ ఆచార్యకు సంస్థ జాతీయ మహిళా కార్యదర్శి బిరుదును ప్రదానం చేశారు.ఈ బిరుదును సంస్థ వ్యవస్థాపకులు రాజేశ్వరి మరియు వేద బ్రహ్మర్షి జైన్ కుమార్ విశ్వకర్మ ప్రదానం చేశారు. సామాజిక సేవ, మహిళా సాధికారత మరియు మతసాంస్కృతిక కార్యకలాపాలకు పద్మావతి సుభాష్ ఆచార్య చేసిన కృషికి గుర్తింపుగా ఈ నియామకం జరిగినట్లు సంస్థ ఆఫీస్ బేరర్లు తెలిపారు.ఈ వేడుకలో జాతీయ మహిళా అధ్యక్షురాలు సుమన్ శ్రీనివాసన్, జాతీయ గౌరవ అధ్యక్షురాలు మరియు జాతీయ జనరల్ వింగ్ కార్యదర్శి చిన్నయ్య ఆచార్య జగదీషన్, కర్ణాటక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత, కర్ణాటక కార్యదర్శి మహేశ్వరి,

భూ తగదాలను ఆపండి, మాకు న్యాయం చేయండి: భూ యజమానులు

సమావేశంలో మాట్లాడుతున్న భూ యజమానులు

బళ్లారి జనవరి 16 ప్రభాతవర్త:

బళ్లారి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ ఎన్.ప్రతాప్ రెడ్డి భూ కుంభకోణాలపై న్యాయ విచారణ జరిపి పేదలకు తగిన రక్షణ కల్పించాలని భూమి మరియు గృహ హక్కుల నిరక్షరాస్య పోరాట కమిటీ నాయకుడు కరియప్ప గుడిమణి డిమాండ్ చేశారు.నగరంలోని పత్రికా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాహిత కార్యకర్త కరియప్ప గుడిమణి మాట్లాడుతూ,1970లలో అప్పటి ల్యాండ్ ట్రిబ్యునల్ సర్వే నంబర్ 715తి కింద ఉన్న 1080 ఎకరాల ఇనామ్ భూమిలో 134 ఎకరాల భూమిని బళ్లారి నగరానికి ఆనుకుని ఉన్న హలదహళ్లిభూమిలోని కౌల్‌బజార్, దానప్ప వీధి మరియు బండిహట్టి ప్రాంతాలలోని 17 కుటుంబాలకు కేటాయించిందని అన్నారు. ఈ భూమి గతంలో దివంగత రాజరాజేశ్వరి శాస్త్రి మరియు ఆమె కుమారుడు బ్రహ్మశాస్త్రికి చెందిన ఇనామ్ భూమి. స్థానిక ప్రభుత్వం ఇనాం భూ రద్దు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, ఈ భూమిలో కూలీ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న దళితులు మరియు వెనుకబడిన తరగతుల ప్రజలకు భూమిని కేటాయించారు.

వీరిలో 7 ఎస్సీ కుటుంబాలు, 4 కురుబలు, 5 మాదివాలలు మరియు 3 ఈడిగలు ఉన్నారు, వీరికి ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా ఫారం నంబర్ 10 ఇవ్వబడింది

04ATP16_04ATP16.qxd 16-01-2026 PM 10:54 Page 1

పార్టీలకు అతీతంగా యోగి వేమన జయంతోత్సవాలను జయప్రదం చేయండి

- లోగో ఆవిష్కరణలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త

మాన వీయ విలువలను తన పద్యాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక సంఘ సంస్కర్త, ప్రజా కవి యోగి వేమన జయంతి ఉత్స వాలు ఈ నెల 19న నిర్వహిస్తున్నామని కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి భవనంలో యోగి వేమన రాష్ట్రస్థాయి జయంతోత్స వాల లోగోను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ..కటారు పల్లిలో ఇప్ప టికే అధికారుల సహకారంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని, భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నా మన్నారు. కదిరి ప్రాంతంలో యోగి వేమన సమాధి కావడం గొప్ప విషయ మని, ఆయన చూపిని మార్గాలు ఎందరికో ఆదర్శనీయమన్నారు. యోగి వేమన జయంతి ఉత్స వాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులను ఆహ్వానించామని వారు దావుద్ పర్యటన సందర్భంగా హాజరు కాలేక పోతున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తోపాటు జిల్లా లోని అన్ని నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, ఎంపిలను ఆహ్వానిం చామని, అందరూ హాజరవుతున్నారన్నారు.

కావున కుల మతాలు, పార్టీలకు అతీతంగా వేమన జయంతి ఉత్స వాలకు కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయా లన్నారు. అలాగే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను శివరాత్రి ఉత్స వాల సందర్భంగా ఘనంగా నిర్వహ జంచనున్నామని, ఈ విష యంపై జిల్లా

జయంతోత్సవాల లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కలెక్టర్ ద్వారా ఉన్నతా ధికారుల దృష్టికి కూ డా తీసుకెళ్లామని, శివరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ సహకారం తో వేమన జయంతి ఉత్స వా లను ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డా.పాలవల పవన్‌కు మార్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్‌భాను, జనసేన నాయకు డు భైరవ ప్రసాద్, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్, టిడిపి నాయకులు, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిన్నవయసులోనే క్రీడల ద్వారా ధైర్యసాహసాలు అవసరం క్రీడలు నాయకులు,కార్యకర్తల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి - రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్

క్రీడాకారులను పరిచయం చేసు కుంటున్న మంత్రి సత్యకుమార్

క్రికెట్ ఆడుతున్న మంత్రిసత్యకుమాం

కరాటే ఆడుతున్న చిన్నారులు

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ దంపతులు,

ధర్మవరంటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

చిన్నవయసులోనే క్రీడల ద్వారా ధైర్యసాహసాలు అవసరమని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం స్థానికప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదా నంలో నిర్వహించిన సంక్రాంతిసంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సత్యకుమార్యాదవ్, సతీమణి సమేతంగా పాల్గొని ప్రజలతో కలసి పండుగ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. ముందుగా గోమా తకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భారతీయ సంస్క ృ తితలో గోమాతకు ఉన్న విశిష్టతను చాటిచెప్పారు. అనంతరం చిన్నారులు ప్రదర్శిం చిన కరాటే విన్యాసాలను మంత్రి ఆసక్తిగా వీక్షించారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్‌ను అధికారికంగా ప్రారంబిం చా రు. స్వయంగా క్రికెట్ బ్యాటింగ్, బౌలి ంగ్, ఫీల్డింగ్‌లలో పాల్గొని తన క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ పోటీల్లో గెలుపొందిన జట్టును, రన్నర్ జట్టును మంత్రి అభినందించి ప్రతి క్రీడాకారు లను ప్రోత్స హించారు. ఈకార్యక్ర మంలో సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆదినా రాయణ,టీడీపీనాయకులు కమతం కాటమయ్య, పణికుమార్, పరిశేసు దాకర్,నాగూర్ హుస్సేన్, సంధారాఘవ, దుర్గానగర్ బాబు, రాళ్లపల్లి షరీప్, జింకాపురుషోత్తం, మాధవరెడ్డి, కేశగాళ్ల శీన,బీజేపీ జిల్లా ప్రధానకార్య దర్శి సాకే ఓబుళేశు, నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు, పట్టణ అధ్యక్షులు జింకాచంద్ర, రూరల్అధ్యక్షులు గొల్లూరు చంద్ర, సోము నాయక్, డాక్టర్ నరసింహులు, జయశ్రీ,, శ్యామరావు, తదితరులు పాల్గొన్నారు

అన్న సంతర్పణకు విరాళం వితరణ..వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరెహాళ్ జనవరి 16 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నసం తర్పణ కోసం విరాళం వితరణ చేశారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి ఆయన విరాళం అందజేశారు. డి.హిరెహా ళ్ మండలం కళ్యం గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు గ్రామంలో నిర్వహిస్తున్న ఆంజనేయస్వామి రథోత్స వం కార్యక్రమంలో భక్తు లకు అన్నసంతర్పణ విషయం ఆయన దృష్టికి తీసుకెళ్ళి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున ఆం జనేయస్వామి రథోత్స వంకు హాజరయ్యే భక్తులకు అన్నసంతర్పణ కార్యక్ర మంకు నిర్వహించేందుకు ఆ గ్రామ ఆంజనేయస్వామి కమిటీ సభ్యులకు రెం డు క్వింటాళ్లు సన్న బియ్యం విరాళం అందజేశారు.

ఈ నేపథ్యంలో ఆయ న మాట్లాడుతూ ఎలాంటి గొడవలకు తావివ్వకుండ స్వామివారి రథోత్స వం, జాతర, స్వామివారి లంకా దహనం తదితర కార్యక్ర మాలు ప్రశాంతంగా జరుపుకోవాలని స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులకు ఆయన సూచించా రు. విరాళం అందుకున్న ఆ గ్రామ ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు మహే ష్, మంజు, చౌడప్ప, ఈరన్న, వెంకటేశులు, లింగప్ప, తిప్పేరుద్ర, పెన్న య్య మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కుల, మత రాజకీయాల కతీతంగా తన వంతు సహాయంగా విరాళం అందించి మానవతాదృ క్పథ ంను చాటుకున్నారని వారు కొని యాడారు. తాను కష్టించి సంపాదించిన సంపాదనలో అ న్న సంతర్పణ, ఉత్స వాల కు, దేవాలయాల నిర్మాణంకు, విగ్ర హ ప్రతిష్టాపన కార్యక్రమాలకు, పేదల వివాహాలకు లాంటి పలు సేవ కార్య క్రమాలకు కాదు, లేదు అనకుండా విరాళం వితరణ చేయడం ఆయనకే సా ధ్యమని వారు పేర్కొన్నారు. విరాళం అందిస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వ్యక్తిగా మన్ననలు పొందడం అభినందిం చదగ్గ విషయ మని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి యూత్ సభ్యులు హరీష్ కుమార్, పవన్, నరేంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తప్ప, గుండు మేస్త్రి మారెన్న తదితరులు పాల్గొన్నారు.

విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

ఆ(అ)టో ఇటో అయితే..మూటగట్టుకెల్లాల్సిందే..!

యాడికి(తాడిపత్రి),జనవరి 16,ప్రభాతవార్తః

అధికలోడు, నిర్లక్ష్యపు ప్రయాణాలతో ముప్పు ఉంటుందని తెలిసినా వాహన యజమానులు, వాహనదారులకు కనువిప్పు కలగడం లేదు. అం దుకు నిదర్శనమే రాయలచెరువులో నిత్యం కనిపించే ఇలాంటి చిత్రాలు. రాయలచెరువులో ట్రాలీ యజమానులు పెద్ద ఎత్తున మూటలు నింపుకుం టూ వాటిపై పొట్టచేతపట్టుకొని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలను ఎక్కించుకొని ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జరగరానిది జరిగితే ఎవరి ప్రాణాలకు ప్రమాదం..? జరిగే నష్టానికి ఎవరు బాధ్యులు అన్న ప్రశ్న లకు జవాబే కరవవుతోంది. వీటిని కట్టడి చేయడానికి రవాణా శాఖ, పోలీసు అధికారులే స్పందిం చాల ని, రాయల చెరు వులో ఉద యం, సాయంత్రం నిత్యం నిర్లక్ష్యంతో ప్రయా ణిస్తున్న ఇలాంటి వాహ నాల వల్ల పెను ప్రమా దం పొంచి ఉందని స్థాని కులు చర్చిం చుకుం టున్నారు.

రాయలచెరు వులో కూలీల ప్రమాదకర ప్రయాణం

హమాలీలకు పొదుపు నగదు పంపిణీ

డి.హిరెహాళ్ జనవరి 16 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప చేతుల మీదుగా లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ హమాలీ కార్మికులకు పొదుపు నగదు మిఠాయిలు పంపిణీ చేశారు. శుక్రవారం రాయ దుర్గం పట్టణం లక్ష్మీబజార్ లో హమాలి యూనియన్ భవనంలో ఆయన లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు గొల్ల నాగరా జు, సభ్యులు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి పంపిణీ కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లక్ష్మీనారాయణ హమాలి యూని యన్ కార్మికులు 80 మందికి ఒక్కొక్కరికి రూ. 12 వేలు వంతున నగదు, స్వీట్ బాక్స్ అందజేశారు. హమాలీలు యూనియన్ సభ్యులు అత్యవసరం, ఆపద సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడరాదన్న సదుద్దే శంతో హమాలి యూనియన్ గౌరవాధ్యక్షులు బండి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కార్మికుల సంపాదనలో కొంతమేర పొదుపు చేయించారు. హమాలీల సంపాదనలో ఇలా పొదుపుచేసి పోగు చేసుకున్న పొదుపు నిధిని 80 మంది హమాలీ కార్మికులకు అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అందుకున్న పొదుపు సొమ్మును వృధా చేయకుండా మీ చిన్నారుల అభివృద్ధి కోసం వెచ్చించి వారిని విద్యా వంతులను చేసి వారి విజ్ఞానానికి ఉపయో గపడేలా ఈ నగదును విని యోగించి మీ పిల్లల భవిష్యత్తుకు ఉప యో గించాలని సూచించారు. కష్టించి పొదు పు చేసుకుని దాసుకున్న ఈ సొమ్మును మీ సొంత ఖర్చుల కు, ఇతర వ్యసనాలకు వెచ్చించి వృధా చేసినట్లు తెలిస్తే మీ కుటుంబ సభ్యులతో చర్చించి మీ హమాలీ సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగు తుందని ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బండి కార్మికులను హెచ్చరించారు. అన ంతరం ఆ యూని యన్ గౌరవాధ్యక్షులు బండి, ఇతర సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు బండి గొల్ల నాగరాజు, ఆంజనేయులు, దేవేంద్రప్ప, హనుమంతు, తిప్పేస్వామి ఇతర హమాలీలతో పాటు వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు నగదు, స్వీట్ బాక్స్ పంపిణీ చేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

ఉరవకొండ డ్రైవర్స్ కాలనీలో భారీ అగ్ని ప్రమాదం..!

- అగ్నికు ఆహుతైన తినుబండాలు, స్టేషనరీ సామాగ్రి గోదాము - ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన ఓమ్ని, బుల్లెట్ వాహనాలు - వ్యాపారికి దాదాపు 30 లక్షల రూపాయల వరకు జరిగిన ఆస్తినష్టం - ఓమ్ని వాహనంలోని బ్యాటరీ షార్ట్ కావడంతో చెలరేగిన మంటలు - 2 గంటలు శ్రమించి మంటలు అదుపులోకి తెచ్చిన అగ్నిమాపకశాఖ

గోదాములో మంటలను అదుపు చేస్తున్న దృశ్యం

మంటలకు ఆహుతైన తిను బం డారాలు, స్టేషనరీ సామాగ్రి గోదాము

పూర్తిగా కలిపోయిన ఓమ్ని, బుల్లెట్ వాహనాలు

గోదాము పక్కనే ఉన్న ఇంట్లో మంటలతో కాలిపోయిన దృశ్యం

ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. కాలనీలో నివాసముండే వ్యాపారి దాదా ఖలంధ ర్‌కు చెందిన తినుబండారాలు, స్టేషనరీ వస్తు సామాగ్రితో కూడిన గోదా ము తోపాటు ఓమ్ని, బుల్లెట్ వాహనాలు అగ్నికు ఆహుతి కావడంతో దాదాపు 30 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం సంభవించింది. విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ సిబ్బంది దాదాపు 2 గంటలపాటు శ్రమించి మంటలు చుటు ప్రక్కలకు పాకకుండా అతికష్టంమీద మంటలను అదుపులోకి తీసుకు వచ్చా రు. ఓమ్ని వాహనంలోని బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు దాదా ఖలంధర్ చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...డ్రైవర్స్ కాలనీలో నివాసముండే దాదా ఖలంధర్ దుకా ణాలకు తినుబండారాలతో పాటు ఇతరత్రా స్టేషనరీ సామాగ్రిను హోల్‌సేల్ ధరలకు సరఫరా చేసే వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం తన ఇంటి పక్కనే విశాలమైన ప్రదేశంలో పెద్ద గోదాములను ఏర్పాటు చేసుకొని సరుకు మోత్తాన్ని అందులో నిల్వ ఉంచి అక్కడి నుండి దుకాణా లకు సరఫరా చేస్తూ జీవనం సాగిస్తు న్నాడు. ఈ క్రమంలో గోదాములోని ఇటీవలే దాదాపు నెల రోజుల క్రితం సరకు రవాణాకై కొనగోలు చేసిన ఓమ్ని వాహనాన్ని శుభ్రం చేసుకొంటున్న తరుణంలో బ్యాటరీ షార్ట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నీళ్ళుపోసి వాటిని అదు పులోకి తెచ్చేందు కు ప్రయత్నించిననూ ఫలితం లేకపోయింది. మంటల క్షణాల్లోనే దావానంలా వ్యాపించి గోదాముకు మోత్తాన్ని వ్యాపించాయి. దీంతో ఓమ్ని వాహనంతోపాటు బుల్లెట్ ద్విచక్రవాహనం, గోదాములోని కుర్ కురే, బిస్కె ట్, చాక్లెట్ ప్యాకెట్ల నిల్వలు, గుట్కా ప్యాకెట్లు, నోటు పుస్తకాలు, అగ్గిపెట్టెలు పూర్తిగా కాలిపోగా గోదాముకు ఆనుకొనే నివాసం గృహం కూడా ఉండటంతో మంటలు ఇంటికి కూడా పాకి కొంతభాగం కాలి పోయింది. ప్రమాద విష యం తెలియగానే విపత్తు నివారణ, అగ్ని మాపక శాఖ సిబ్బం ది హుటాహుటిన వాహనంతోపాటు అక్కడికి చేరుకొని అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో దాదాపు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిమాపకశాఖ సకాలంలో స్పందించిన ఫలితంగా మంటలు చుట్టుపక్కలకు విస్తరించకుండా భారీ ఆస్తి, ప్రాణనష్టం నివారిం చగలిగారు. ప్రమాదం జరిగిన వెంటనే యజమాని దాదా ఖలంధర్ అప్ర మత్తమై మంటల్లోనే సాహసం చేసి గోదాములో నిల్వ ఉంచిన రెండు సిలెండర్లు, వాహనాలకు గ్యాస్‌ను ఎక్కించే మిషన్‌ను బయటితెచ్చి పడేయడంతో భారీ విస్ఫోటంను నివారించగలిగారు.

జీవనాధారాన్ని కోల్పోయాను ప్రభుత్వం ఆదుకోవాలి : అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి తినుబండారాలు, స్టేషనరీ సామాగ్రి హోల్‌సేల్ వ్యాపారాన్ని ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న తరుణంలో జరిగిన అగ్నిప్రమాదం తనను కోలుకో లేకుండా దెబ్బతీసిందని ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధి తుడు దాదా ఖలంధర్ వేడుకొంటున్నాడు. ప్రమాదంలో సర్వస్వం కోల్పో వడంతోపాటు అప్పులపాలయ్యానన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుండి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

తాళాలు వేసిన ఇళ్ల చోరీలకు పాల్పడే ఇద్దరు దొంగలు అరెస్టు

రూ.30లక్షలు విలువచేసే 282.087గ్రా"బంగారు, 371.300గ్రా"వెండి ఆభరణాలు రికవరీ విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి నర్సింగప్ప

పెనుకొండ జనవరి 16 (ప్రభాతవార్త)

తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ నర్సింగప్ప పర్యవేక్షణలో స్పెషల్ టీం పోలీసులు శుక్రవారం పాలసముద్రం క్రాస్ వద్ద అరెస్ట్ చేసి దాదాపు రూ.30లక్షలు విలువ చేసే 282.087 గ్రాముల బంగారు, 371.300 గ్రాముల వెండి ఆభరణాలను రికవరీ చేస నట్లు పెనుకొండ డి.ఎస్.పి నర్సింగప్ప శుక్రవారం పెనుకొండ డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.విలేకరుల సమావేశంలో డీఎస్పీతో పాటు పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు, సోమందపల్లి ఎస్సై రమేష్ బాబు,పరిగి ఎస్ఐ రంగడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ నర్సింగప్ప తెలిపిన సమాచారం మేరకు అనంతపురం పట్టణం బుడ్డప్ప నగర్ కు చెందిన షికారి శాలి, షికారి కోట య్యలు ఇద్దరూ గత2024సంవత్సరం నుండి పెనుకొండ,సోమం దపల్లి, గోరంట్ల,పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడే వారిని వీరిపై నాలుగు మండలాలలో అనేక చోరీ కేసులు నమోదు కావడంతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రతిష్టా త్మకంగా తీసుకోవడం జరిగిందని,ఎస్పీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ టీంలో గోరంట్ల యుపిఎస్ ఇన్స్పెక్టర్ బి.శేఖర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆర్ .పి.సతీష్ కుమార్,లు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని, శుక్రవారం దర్యాప్తులో పాల సముద్రం క్రాస్ వద్ద ఇద్దరు ముద్దాయిలు అనుమానా స్పద ంగా తిరుగుతూ పోలీసు లను చూసి పారిపోవ డానికి ప్రయత్నించిన ఇద్దరు దొంగ లు షికారి శాలి,షికారి కోట య్యలను పట్టుకొని విచారించగా 2024 సంవత్స రం నుండి 2026 మధ్యకాలంలో పెనుకొండ, సోమందపల్లి, గోరంట్ల, పరిగి, పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వరు స ఇల్ల చోరీలు చేసినట్లు ఒప్పు కున్నారని తెలిపారు. ముద్దాయిల వద్ద నుండి దాదా పు రూ. 30లక్షల విలువచేసే 282.087 గ్రాముల బంగారు ఆభరణాలు. 371.300 గ్రాముల వెండి ఆభరణాలు, స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ చేసిన ముద్దాయి లను కోర్టులో హాజరు పరుస్తామని డీఎస్పీ తెలిపారు.ఇళ్ల చోరీలకు పాల్పడే ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి చోరీసొత్తును రికవరీ చేయడంలో కీలకపాత్ర పోషించిన గోరంట్ల యుపిఎస్ ఇన్స్పెక్టర్ బి.శేఖర్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆర్ .పి. సతీష్ కుమార్,సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారని డిఎస్పి నర్సింగప్ప తెలిపారు.

రికవరీ సొత్తును చూపుతున్న డిఎస్పి నర్సింగప్ప

నందీశ్వరునికి పలు రకాల పండ్ల రసాలతో అభిషేకం

- సాంప్రదాయం కనుమరుగు కాకుండా ఉండేందుకే ముగ్గుల పోటీలు

- శివాలయం కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు

నందీశ్వరునికి అభిషేకం చేస్తున్న దృశ్యం

ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

బహుమతి అందచేస్తున్న ఆలయ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు

తాడిపత్రిఅర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా ఉండేందుకు ప్రతి ఏడాది జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తున్నామని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చంద్ర మోహన్‌నాయుడు పేర్కొన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని తాడి పత్రిలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలోని నందీశ్వరుని విగ్రహం వద్ద జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. కనుమ పురస్కరించుకుని శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వామి ఆలయం ఎదురుగా ఉన్న నందీశ్వరుని విగ్రహానికి వివిధ రకాల పండ్ల రసాలు, సుగ ంధ ద్రవ్యాలతో అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నంది విగ్రహానికి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. నందీశ్వ రుడు విగ్రహం ఎదురుగా దాదాపు 65 మంది మహిళలతో వివిధ కాన్సెప్ట్‌ల తో కూడిన ముగ్గుల పోటీని ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన అఖిల, అపర్ణ, హరిప్రియ లకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతిగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, రవి శర్మ, యోగానంద కుమార్, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీరుగారుతున్న నిర్వహణ

ః వృథాగా పోతున్న సాగునీరు - పట్టించుకునే నాథుడే లేరు

యాడికి కాలువ నుంచి వృథాగా పోతున్న సాగునీరు

అక్రమంగా మట్టితీసిన గోతిలోకి చేరుతున్న నీరు

పెద్దఎత్తున గోతిలోకి చేరిన నీరు

కాలువ గట్టుకు పడిన గండి

యాడికి(తాడిపత్రి),జనవరి 16,ప్రభాతవార్త ః

యాడికి మండలంలో వర్షాభావం వేదిస్తున్నా బోరుబావుల్లో వచ్చే అరకొర నీటితోనే సాగు విస్తీర్ణం పెరగడంతో బోరుబావుల్లో నీటి పరిమాణం మరింత తగ్గుముఖం పడుతోంది. ఎమ్మెల్యే చొరవతో ఉన్నతాధికారుల ఆచరణతో యాడికి కాలువకు ఇటీవల సాగునీటిని విడుదల చేయడంతో రైతుల్లో ఆశలు మొలకెత్తాయి. యాడికి కాలువలో నీటి పారుదలతో సమీప బోరుబావుల్లో నీటి పరిమాణం పెరుగుతుందని అన్నదాతల ఆశ. అయితే కాలువ గట్లు బలహీన పడటం, క్షేత్రస్థాయిలో నిర్వహణ నీరుగారిపోవడంతో సాగునీరు పక్కదారి పట్టి వృథాగా మారుతోంది. సాగునీటిని విడుదల చేసిన అధికా రులు కాలువ వెంట పర్యవేక్షణను గాలికి వదిలేశారు. దీంతో కాలువ గట్లకు గండిపడి సాగునీరంతా వ్యర్థమవు తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాడికి-పచ్చారుమేకలపల్లి మధ్యన రహదారికి పక్కన కాలువ కు గండి పడటంతో సాగునీరంతా పక్క నే ఉన్న పెద్దగోతిలోకి చేరి నిరుప యోగంగా మారి పోతోంది. పక్కదారి పట్టిన ఈ సాగునీరు యాడికి ప్రధాన కాలువ పక్కనే ఉన్న వంకలోకి వెళ్లినా అందులోని చెక్‌డ్యామ్‌లైనా నిండేవని, ఇలా అక్రమంగా మట్టితీసిన గోతిలోకి చేరడం వల్ల ఎవరికి ప్రయోజనమో సంబంధిత అధికారులకే తెలియాలి. అటు చెక్‌డ్యామ్‌లకు వెళ్లక, యాడికి వైపు కాలువలో ముందుకు సాగక వృథాగా పోతుండటంతో సద్వినియోగం ప్రశ్నార్థకంగా మారింది. జలవనరుల శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఇంటర్‌నేషనల్ వేదిక్ మ్యాథ్స్ ఛాంపియన్‌గా విజన్ విద్యార్థి వర్షితాబాయి

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త

జాతీయ గణిత దినోత్సవం-2025 సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వేదిక్ మ్యాథ్స్ లెవెల్ వన్ పోటీలలో యాడికి పట్టణానికి చెందిన విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి మరాఠీ వర్షితాబాయి అత్యంత తక్కువ సమయంలో తనకిచ్చిన గణిత సమస్యలను కేవలం 3.4 నిమిషాల్లో 75 ప్రశ్నలకు సమాధానాలు పూర్తిచేసి ఇంటర్‌నేషనల్ వేదిక్ మ్యాథ్స్ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే అదే లెవెల్లో విజన్ ఇంగ్లీష్ మీడియం విద్